అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 09 మే 2025 పేజీలు : 04

నేడే ఉరవకొండకు సీఎం చంద్రబాబు రాక

- పరిశీలించనున్న హంద్రీనీవా విస్తరణ పనులు - సీఎంపై ఆశలు ఎన్నో..
- 3850 క్యూసెక్కులకు బదులు 10వేల క్యూసెక్కులకు కాలవ విస్తరణపనులు పెంచాలని రైతుల ఆశలు - జిల్లాలో ఆయకట్టుకు నీరెప్పుడన్నది ప్రశ్న

హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులు జరుగుతున్న దృశ్యం, లైనింగ్ పనులు జరుగుతున్న దృశ్యం

అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం, వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాలువ విస్తరణపనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిశీలించేందుకు శుక్రవారం వస్తున్నారు. కాలువ పనులను పరిశీలించి సంబంధిత అధికారులతో పనులను సమీక్షించి రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఛాయాపురం గ్రామం వద్ద నిర్వహించనున్నారు. సాయంత్రం బెంగుళూరులో జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం కానున్నారు.

సీఎం చంద్రబాబునాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు హంద్రీనీవా ఆయకట్టు రైతుల్లో గంపెడు ఆశలు నెలకొన్నాయి. హంద్రీనీవా ప్రధాన కాలువను మాల్యాల వద్ద నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరణ పనులు కాలువ కింది భాగంలో లైనింగ్ పనులను చేపడుతున్నారు. 3850 క్యూసెక్కులకు బదులు 10వేల క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులను చేపట్టాలని, ఆ దిశలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు, మేధావులు, రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. అదే విధంగా హంద్రీనీవా కాలువ విస్తరణపనులు లైనింగ్ పనులకు మాత్రమే టెండర్లు పిలిచారు, పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా హంద్రీనీవా కాలువ వెంట డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసి పంట పొలాలకు నీళ్లు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశలో జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబునాయుడు తగిన ఆదేశాలు ఇస్తారని రైతులు ఆశతో ఎదురు చూస్తున్నారు. హంద్రీనీవా

కాలువ పనులను మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలిస్తున్న దృశ్యం

సుజల స్రవంతి పథకం కింద శ్రీశైలం జలాశయం లోతట్టు ప్రాంతమైన మాల్యాల వద్ద నుంచి జీడిపల్లి జలాశయం వరకు 800 కోట్లతో హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో గుత్తేదారులు ప్రస్తుతం చేపడుతున్నారు. పనులు వేగంగా జరుగుతున్నాయి. మెగా ఇంజినీరింగ్ సంస్థ, విపిఆర్ ఇన్‌ఫ్రా కంపెనీలకు పనులను అప్పగించారు. ఆ సంస్థలు కాలువ విస్తరణ పనులను చురుగ్గా చేపడుతున్నాయి. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి ప్రధాన కాలువ వెడల్పు పనులు పూర్తి కావాలని ప్రభుత్వం ఆదేశించడంతో పనులను గుత్తేదారులు చురుగ్గా చేపడుతున్నారు. ఇదే విధంగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ వరకు 216.3 కిలోమీటర్ల మిగతా 4 లో...

ఆయకట్టుకు నీళ్లు ఇచ్చేందుకు 9న సీఎం ఆదేశాలు ఇవ్వాలి : సిపిఐ నేత జగదీష్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు హంద్రీనీవా పథకం కింద నీళ్లు ఇవ్వాల్సి ఉందని అయితే పిల్ల కాలువలు తవ్వేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని సిపిఐ నేత డి.జగదీష్ ఆరోపించారు. హంద్రీనీవా ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే విధంగా పిల్ల కాలువ తవ్వేందుకు 9వ తేదిన జిల్లా పర్యటనలో సీఎం ఆదేశాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హంద్రీనీవా ప్రధాన కాలువను మాల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 3850 క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువ వెడల్పు చేసే పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడాన్ని హర్షిస్తున్నామన్నారు. కృష్ణ జలాలు హంద్రీనీవా ఆయకట్టు కింద రైతులకు అందాలంటే పిల్ల కాలువలు తవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని జగదీష్ డిమాండ్ చేశారు.

10వేల క్యూసెక్కులతో కాలువ వెడల్పు పనులు చేపట్టాలి : సిపిఎం నేత రాంభూపాల్

హంద్రీనీవాసుజలస్రవంతి పథకం కింద మాల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు 3850 క్యూసెక్కుల సామర్థ్యంతోనే కాలువ వెడల్పు పనులు ప్రస్తుతం చేపడుతున్నారని గతంలో ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు 10వేలక్యూసెక్కుల సామర్థ్యంతో రాష్ట్రప్రభుత్వం హంద్రీనీవా కాలువ పనులను వెడల్పు చేయాలని సీపీఎం నేత రాంభూపాల్ డిమాండ్ చేశారు.గతంలో వైసిపిప్రభుత్వం 6400క్యూసెక్కుల సామర్థ్యంతో మాల్యాల నుంచిజీడిపల్లి రిజర్వాయర్ వరకు కాలువ వెడల్పు పనులు చేపట్టేందుకు జీవో ఇచ్చింది. అయితే ఆ జీవోను జగన్ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఎన్నికల్లో టిడిపి నేతలు కూడా హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు విషయంలో హామీలుఇచ్చారని, ఆహామీమేరకు 10వేలక్యూసెక్కుల సామర్థ్యంతో చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా హంద్రీనీవా కింద ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే పిల్లకాలువలు అవసరంఅని ఈవిషయంలో జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తగిన చర్యలు తీసుకోవాలని సీపీఎం నేత రాంభూపాల్ డిమాండ్ చేశారు.

జిల్లా పర్యటనలో ఆర్డిటిపై చంద్రబాబు స్పందించేనా...?

- పీ 4 విధానం కింద ఆర్డిటీ పేదరిక నిర్మూలానికి కృషి చేస్తోంది కదా...? - ఆర్డిటి కోసం ఉధృతం అవుతున్న ఉద్యమాలు - కేంద్ర స్పందన కోసం ఎదురుచూపులు



అనంతపురం, మే 8, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్రంలో పి 4 విధానం ద్వారా వివిధ సంస్థల సహకారంతో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడుం బిగించారు. ఆ మేరకు పలు సంస్థల ప్రతినిధులతో పీ 4 విధానం గురించి ఇటీవల విజయవాడలో సీఎం కార్యాచరణ ప్రకటించిన విషయం తెలిసిందే.. అదే పి 4 పథకం సలహాలోనే ఐదు దశాబ్దాలుగా పేదరిక నిర్మూలన కోసం అనంతపురం కేంద్రంగా ఉన్న ఆర్డిటి సర్వశక్తులు ఒడ్డుతోంది. హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ రూపాల్లో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటి గట్టి చర్యలు తీసుకుంటుంది. అనంతపురం తో పాటు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 21 జిల్లాల్లో దాదాపు 4000 గ్రామాల్లో వివిధ కార్యక్రమాలను ఆర్డిటి నిర్వహిస్తోంది. ప్రధానంగా విదేశీ నిధులతోనే వివిధ స్కీముల కింద కార్యక్రమాలు నిర్వహిస్తోంది.. అయితే గత రెండేళ్ల నుంచి విదేశీ నిధులు ఈ సంవత్సర రాకుండా కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోంది. ఈ ఏడాది ఆ నిధులు రాకుండా పూర్తిగా నిలిచిపోయాయి. ఆ సంస్థకు నిధులు వెనుకబడుతనం, కరువులు ఎక్కువగా ఉన్న రాయలసీమ జిల్లాలు లాంటి జిల్లాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉమ్మడి అనంత పురము జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఆర్డిటి కోసం రాజకీయాలకతీతంగా ప్రజల ఉద్యమిస్తున్నారు.. 9వ తేదీన అంటే శుక్రవారం జిల్లా పర్యటనకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్డిటి విషయంలో బహిరంగంగా స్పందిస్తాడా లేదా అన్నది చర్చనీయం సంఘ మారింది. జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధితో చర్చించి గతంలో వచ్చినట్లే విదేశీ నిధులు వచ్చే విధంగా కేంద్రం తగిన అనుమతి ఇచ్చేందుకు సీఎం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్డిటి వ్యవస్థాపకుడు , దివంగత విన్సెంట్ ఫెరర్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలపాలిట దేవుడు. జిల్లాలో ఎన్నో గ్రామాల్లో ఆర్డిటి తరఫున తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేరు ప్రఖ్యాతులు గడించారు. అనంతపురం జిల్లా తో పాటు ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఆర్డిటి సేవ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తరిస్తూ వచ్చింది.ప్రభుత్వం చేయలేని పనులు కూడా ఆర్డిటి సంస్థ చేసి పేద మధ్య తరగతి ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది. ఆర్డిటి వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెరర్ మనకు దూరమైన ఆర్డిటి సేవా కార్యక్రమాలు ఆగలేదు. సేవా , అభివృద్ధి కార్యక్రమాలు ఆర్డిటి సంస్థ లో పనిచేసే అంకితభావంతో ఉన్న ముఖ్యులు, ప్రతినిధులు, సిబ్బంది ముందుకు తీసుకువస్తున్నారు. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెరర్ , ఇతర ఆర్డిటి డైరెక్టర్లు, వివిధ స్థాయిలో ఉన్న ప్రతినిధులు ఎంతో కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూరూ.ఏడాదికి సగటున 500 కోట్లకు పైగా బడ్జెట్ ఉండేది అని తెలియ వచ్చింది. గత రెండేళ్ల నుంచి వచ్చే విరాళాలపై కేంద్రం నిషేధం విధించడంతో ఆర్డిటీ కీలక విభాగాల్లో విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, పర్యావరణం, పొదుపు సంఘాలు, గ్రామీ ణ క్రీడలు, పారా ఒలింపిక్స్, దివ్యంగా సేవలు, ఉపాధికి ఊతమిచ్చే ట్రైనింగ్ ప్రోగ్రాం, స్కాలర్షిప్ అన్నీ తగ్గిస్తూ వచ్చున్నారు. అనంతపురం జిల్లాలో ప్రతి గ్రామంలో ఆర్డిటీ సేవలు వినియోగించుకోని ప్రజలు ఉండరేమో. కరోనా సమయంలో ఎందరో పేద ప్రజలకు ఆయువు పోసింది బత్తలపల్లి ఆస్పత్రి.దేశంలో టాప్ 10 ఎన్జీవో లలో ఆర్డిటీ ఒకటి, విదేశీ విరాళ నియంత్రణ చట్టం కిం ద పునరుద్ధరణ కాక నిధులు నిలిపివేశారు. . ఇది ప్రతి సంవత్సరం 8.5 లక్షల మంది రోగులకు విస్తరించే ..300 కోట్లకు పైగా విలువైన వైద్య సేవలు నిలిచిపోయాయి. అందులో పనిచేసే 3,000 మంది సిబ్బంది నిరుద్యోగులుగా మారతారు. యువత ఆర్డిటీ ప్రాయోజిత అనంత గ్రామీణ క్రీడా గ్రామం నుండి వారి స్పాన్సర్‌షిప్‌ను కోల్పోతారు. ఆర్డిటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెరర్ , స్పెయిన్ నుంచి అనంతపురం కు వలస వచ్చారు. ఆయన 1969లో లాభాపేక్షలేని సంస్థను ప్రారంభించారు.. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా 3,500 కంటే ఎక్కువ గ్రామాల్లో పనిచేస్తుంది, ఆర్థికంగా బలహీన వర్గాల నుండి 4.5 లక్షలకు పైగా ప్రజలు సేవలందుకుంటున్నారు. ఇది విద్య, మహిళా సాధికారత, సమ్మిళిత అభివృద్ధి, సమాజ ఆరోగ్య అభివృద్ధి కోసం క్రీడలను నిర్వహిస్తుంది. దాదాపు ఇరవై సంవత్సరాల నుంచి మూడు ఆసుపత్రులను నిర్వహిస్తోంది, ఇది ఏటా 8.5 లక్షల మంది అవుట్ పేషెంట్లు 60,000 మంది ఇన్ పేషెంట్లకు చికిత్స చేస్తారు. కోవిడ్ మహమ్మారి సమయంలో, ట్రస్ట్ 300 పడకలతో ఉన్న బత్తలపల్లి ఆసుపత్రిని కరోనావైరస్ ఆసుపత్రిగా మార్చింది. కరోనా సమయంలో బత్తలపల్లి ఆసుపత్రి సేవలు చెప్పడం ఎవరి తరం కాదు.ఇది 10,000 మంది రోగులకు చికిత్స చేసింది. ఆర్డిటీ 264 మంది విద్యార్థులతో మూడు ఇన్ క్లూజివ్ రెసిడెన్షియల్ ప్రాథమిక పాఠశాలలు 466 మంది విద్యార్థులతో రెండు ఇన్ క్లూజివ్ ఉన్నత పాఠశాలలను నడుపుతోంది. జిల్లా నుండి జాతీయ అంతర్జాతీ య స్థాయి వరకు అన్ని ప్రభుత్వ సంస్థల మన్నన పొందింది. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలతో పాటు తెలంగాణలోని వెనుకబడిన కొన్ని ప్రాంతాల్లో కూడా సామాజిక సంక్షేమ ప్రాజెక్టుల అమలు కోసం విదేశీ నిధుల ఉచిత ప్రవాహాన్ని సులభతరం చేస్తుంది. దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డిటీని రక్షించడానికి అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలి. పేద ప్రజలకు సేవ చేయడానికి ఆర్డిటీని స్థాపించిన ఫెరర్ కుటుంబంపై అలాగే నిస్వార్థ సేవ అందిస్తున్న ఆర్డిటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.. ఎఫ్సిఆర్ఏ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. ఆర్డిటీ గ్రామీణాభివృద్ధిపై దృష్టి సారించి వివిధ కార్యక్రమాలు చేయడానికి విదేశీ నిధులను అందుకుంటుంది. ఆర్డిటీ సంస్థ విదేశీ సహకార నియంత్రణ చట్టం కింద 1970లో నమోదు అయ్యింది. ఆర్థిక నివేదికలతో సహా పారదర్శక ఆర్థిక పద్ధతులను నిర్వహిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య, ఇతర గ్రామీణ అభివృద్ధి రంగాల్లో ఆర్డిటి ఎంతో సేవలు అందిస్తుంది. నిరుపేదలకు గృహ నిర్మాణాన్ని చేపడుతోంది. వికలాంగులకు పాఠశాలలను, ఇతర సేవ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ విధంగా అనంతపురం ఇలాంటి వెనుకబడిన జిల్లాల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ , సేవ కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటి సంస్థ కూడా ఒక మతాన్ని ప్రోత్సహిస్తుందని నింద వేసి విదేశ నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం నిధులు నిలుదల చేయడం ఎంతవరకు సబబు? పవిత్ర హృదయంతో ఆర్ డి టి సంస్థ ప్రతినిధులు, సంస్థ సేవా , అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే మతాన్ని అంటగట్టడం , నిధులు నిలువుదల చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పైన ప్రజల్లో అసంతృప్తి లో లోపల రగిలిపోతుంది. కేంద్రం ఆర్డిటిపై కేంద్రం దెబ్బ కొడితే అత్యంత వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లా లాంటి జిల్లాల ప్రజల కడుపు కొట్టినట్లు అవుతుంది.. ఒకవేళ ఎక్కడైనా చిన్న చిన్న తప్పులు జరిగి ఉంటే వార్నింగ్ ఇచ్చి ఆర్డిటి సేవలను తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉత్తర కాశీ యాత్రలో విషాదం..!!

హెలికాప్టర్ ప్రమాదంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సోదరి వేదవతి కుమారి మృతి

తీవ్ర గాయాలపాలైన బావ ముష్టూరు భాస్కర్

ప్రమాద ఘటనలో తీవ్రంగా గాయపడిన ముష్టూరు భాస్కర్

హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ముష్టూరు భాస్కర్ దంపతులు

గుంతకల్లు,మే 8,ప్రభాతవార్త

ఉత్తరాఖండ్ లోని ఉత్తరకాశి యాత్రలో విషాదం చోటుచేసుకుంది.గురువారం ఉదయం జరిగిన ఘోర హెలికాప్టర్ ప్రమాదంలో అనంతపురం టిడిపి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సోదరి వేదవతి కుమారి (48) మృతి చెందగా,ఆయన బావ ముష్టూరు భాస్కర్ తీవ్ర గాయాలపాలయ్యారు.హెలికాప్టర్ లో ఏడుగురు ప్రయాణిస్తుండగా ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ముష్టూరు భాస్కర్ ఒక్కరే తీవ్ర గాయాలతో బయట పడినట్లు తెలుస్తోంది.చికిత్స నిమిత్తం ఆయనను సమీపంలోని ఎయిమ్స్ రిషికేష్ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన ఎంపీ,ఆయన భావ భాస్కర్ కుటుంబాలలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.సమాచారం అందుకున్న ఇరువురి కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం ఉత్తరాఖండ్ (రిషికేష్) కు బయలుదేరి వెళ్లారు.ఇదిలా ఉండగా ఉత్తర భారత దేశ యాత్రల కోసం ముష్టూర్ భాస్కర్ దంపతులు టూరిస్ట్ ప్యాకేజీ ద్వారా ఈనెల 6న గుంతకల్లు నుండి బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు.అక్కడి నుండి విమాన మార్గం ద్వారా టూర్ కు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.11న తిరిగి గుంతకల్లుకు రావాల్సి ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది.ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చివరి చెల్లెలైన వేదవతి కుమారి ని 1994 మార్చి 24న పట్టణానికి చెందిన ముష్టూరు భాస్కర్ కి ఇచ్చి వివాహం జరిపించారు.వీరికి అభిషేక్,సాయి అను ఇద్దరు కుమారులు ఉన్నారు.భాస్కర్ ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారంతో పాటు,ఓ ఆసుపత్రి,మద్యం షాపులను నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు విచారం వ్యక్తం చేశారు.

సత్యసాయి జిల్లా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు జాతీయస్థాయి అవార్డుల పంట

అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్య సాయి జిల్లాలోని రైతు ఉత్పత్తిదారు సంఘాలకు జాతీయ స్థాయి అవార్డులు దక్కాయి. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సహకారంతో పదివేల రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు, బలోపేతంలో భాగంగా సెంట్రల్ సెక్టార్ స్కీమ్ క్రింద ఏర్పాటైన రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ముదిగుబ్బకు చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ముదిగుబ్బ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ, బత్తలపల్లికి చెందిన బత్తలపల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీలకు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు అవార్డుకు ఎంపికయ్యాయి. గురువారం న్యూఢిల్లీలోని నాఫెడ్ హెడ్ ఆఫీస్‌లో ఆహుతుల మధ్య జరిగిన కార్యక్రమంలో నాఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ అగర్వాల్ ముదిగుబ్బ, బత్తలపల్లి ఎఫ్.పి.ఓల చైర్మన్, సి.ఈ.ఓలకు అవార్డు ప్రధానం చేశారు. ముదిగుబ్బ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ తరపున డైరెక్టర్ ఆవుల చంద్రమోహన్, సీ.ఈ.ఓ సతీష్, బత్తలపల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ తరపున డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, సీ.ఈ.ఓ పవన్ కుమార్‌లు యోగ్యతా పత్రం, మెమెంటో, అవార్డు స్వీకరించారు. అంతేగాక ఈ ఎఫ్.పి.ఓలకు నాఫెడ్ ఫ్రాంచైజీ కూడా ఇచ్చారు. జిటి భారత్ తరపున ఆశిష్ కుమార్ ఉత్తమ ఎఫ్.పి.ఓల ప్రమోటింగ్ ఏజెన్సీగా అవార్డు అందుకున్నారు. ఎఫ్‌పిఓల నిర్వహణ, నాయకత్వం, వ్యాపార టర్నోవర్, ఇతర ప్రభుత్వ శాఖలు, సంస్థలతో అనుసంధానం, లీగల్ కాంప్లియెన్సెస్ తదితర 19 అంశాలలో గణనీయమైన ప్రగతిని సాధించినందుకు నాఫెడ్ సంస్థ ఈఎఫ్.పి.ఓలను అవార్డుకు ఎంపిక చేశారు. ఉద్యాన, వ్యవసాయ శాఖ, డిఆర్‌డిఏ, ఏపీ మార్క్ ఫెడ్, ఏరువాక కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రం, ఆయా మండలాలలోని స్వయం సహాయక సంఘాలు, సమాఖ్యలతో కలిసి రైతులకు సేవలందించడంలో ఈ.ఎఫ్.పి.ఓలు ముందున్నాయి. కొన్ని ఎరువులు, పురుగుమందుల కంపెనీ తోటి రిటైల్ డీలర్ షిప్ తీసుకోవడం కూడా వీటి ఉన్నతికి తోడ్పాటై రైతులకు సరసమైన ధరలకు ఎరువులు పురుగుమందులు పంపిణీ చేయగలిగారు. గత సంవత్సరంలో ముదిగుబ్బ సుమారు ఐదు కోట్లు, బత్తలపల్లి ఎఫ్.పి.ఓ సుమారు 8 కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు జరిపాయి. నాఫెడ్ సంస్థకు దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 1280 ఎఫ్.పి.ఓలలో 12 ఎఫ్.పి.ఓలను ఎంపిక చేయగా అందులో మన జిల్లా నుండి రెండు ఎఫ్.పి.ఓలు ఉండటం జిల్లాకే గర్వకారణము. దేశంలో పదివేల ఎఫ్.పి.ఓల ఏర్పాటు, బలోపేతంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 3ఉత్తమ సిబిబిఓలలోజిల్లాలో పనిచేస్తున్న గ్రాంట్‌థార్నటన్ భారత్ఎల్.ఎల్.పికికూడా అవార్డుదక్కింది. నాలుగు సంవత్సరాల పాటు క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి సిబ్బంది, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఇతర ప్రభుత్వ అధికారుల సహకారంతో రైతులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి చేసిన కృషికి తగిన గుర్తింపు లభించినందుకు నాఫెడ్ వారికి జీటి భారత్ టీం లీడర్ రామాంజులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వేతర సంస్థల సహాయ సహకారాల వల్లనే ముదిగుబ్బ, బత్తలపల్లి ఎఫ్.పి.ఓలతోపాటు జి.టి.భారత్‌కు కూడా అవార్డు సాధ్యమైనాదని ఆయా రైతు ఉత్పత్తిదారు కంపెనీ ల చైర్మన్లు మల్లికార్జున రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు ధన్యవాదములు తెలిపారు.

అవార్డులు అందుకుంటున్న దృశ్యాలు

ఆప్కాస్ విధానాన్ని రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి... సీఐటియు

ముస్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్న సిఐటియు నాయకులు, కార్మికులు.

రాయదుర్గం, మే 08 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలని నిర్ణయిస్తే ముందుగా మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం కార్మికులతో కలిసి స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అరగంట పాటు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తూ ప్రజల ప్రాణాలను మరియు వారు అనారోగ్యాల బారిన పగకుండా కాపాడుతున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయకుండా ఏళ్ల తరబడి వారితో ప్రభుత్వాలు గోడఉ చాకిరీ చేయించుకోవడం ఎంత మేరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రజలకు అత్యంత అవసర సేవలను అందిస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాయదుర్గం పురపాలక సంఘంలో వివిధ కారణాల వల్ల మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాల్సి ఉండగా నేటికి ఒకరికి కూడా ఉద్యోగం కల్పించిన పరిస్థితి లేదని మండిపడ్డారు. పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్న కార్మికుల సంఖ్యను మాత్రం పెంచకుండా ఉన్న కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవడం దుర్మార్గమైనదని, తక్షణమే పట్టణ జనాబాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకోకపోతే ఈనెల 20వ తేదీ చేపట్టే దేశవ్యాప్త సమ్మెతో పాటు 21,22తేదీలలో కూడా మున్సిపల్ కార్మికులు సమ్మె చేపడుతున్నటున్న తెలియజేశారు. అదే విధంగా కార్మిక పట్ల మరియు వారి సమస్యల పట్ల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికులు చేపడుతున్న దేశవాప్త సమ్మెలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేస్వామి, కార్యదర్శి రాము, కార్మికులు సిద్ద, ఎర్రిస్వామి, ఆదిలక్ష్మి, వన్నూరమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

ప్రధాన కాలువల్లో పూడికతీత పనులు చేపట్టిన కమీషనర్

రాయదుర్గం, మే 08 ప్రభాతవార్త:

డ్రైనేజీల్లో పూడిక తీత పనులు చేయిస్తున్న మున్సిపల్ కమీషనర్

రాబోవు వర్షా కాలమును దృష్టిలో ఉంచుకొని పట్టణం లోని ప్రధాన కాలు వల యందు కార్మి కులతో పూడికతీత పనులను మున్సి పల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి చేయిం చారు. గురువారం పట్టణంలోని ముత్రా సి కాలనీ, బైపాస్ రోడ్డు మరియు పార్వతీనగర్ వద్ద ఉన్న పెద్ద కాలువలలో పూడికతీయు ప్రక్రియను పరిశీలించారు. రాబోవు 10 రోజుల్లో పట్టణంలోని ప్రధాన కాలువ అన్నింటిలో పూడిక తీయించే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కమీషనర్ వెంటనే డిఈ రవిప్రకాష్, ఏఈ నరసింహులు, శానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలు చెక్ చేసుకోకుండా సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, పోస్టులు పెట్టి ఇబ్బందులు తెచ్చుకోవద్దు... ఎస్సై

డి.హీరేహాళ్, మే 08 ప్రభాతవార్త:

ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

వాస్తవాలను చెక్ చేసుకోకుండా సోషల్ మీడియాలో మరియు ఫేక్ న్యూస్, పోస్టులు పెట్టి ఇబ్బందులు తెచ్చుకోవద్దని డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అలజడులు, విద్వేషపూరితమైన మెసేజ్లను, ఆడియో, వీడియోలను షేర్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. ఫెహల్గాం ఉగ్రదాడి, అనంతరం పరిణామాల నేపథ్యంలో విద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేసినా, పోస్ట్ చేసినా, ఆడియో, వీడియో మెసేజ్ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చ గొట్టేలా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తమమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న తర్వాతే సోషల్ మీడియాలో షేర్ చేయాలని, అలా కాకుండా ఫేక్ న్యూస్, మెసేజీలు, రెచ్చగొట్టే, కించరిచే వ్యాఖ్యలు తదితర మెసేజీలు ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతి సామాజిక మధ్యమాల గ్రూపులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా పోలీసులు, సైబర్ సెల్ పోలీసులతో నిఘా ఉంచామని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దని ఆయన కోరారు.

పోలీసుల తీరు మారాలి....

ఎడిటర్ ఇంటిపై దాడి అమానుషం...

వినతిపత్రం అందజేస్తున్న విలేఖర్లు.

కళ్యాణదుర్గం టౌన్, మే 08 ప్రభాతవార్త:

పత్రికా స్వేచ్చకు భంగం కలిగిస్తూ పోలీసులు వ్యవహరిస్తున్నారని వారు తీరు మారాలని విలేఖరుల సంఘం నాయకులు అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఈశ్వరమ్మకు వినతిపత్రం అందించారు. గురువారం ఆర్డీఓ కార్యాలయంలో నిబంధనలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై ఎలాంటి నోటీసులు లేకుండా విజయవాడలో ఆయన ఇంటిపై దాడి చేయడం దారుణమన్నారు. కేవలం నిజాలను రాసినందుకే దాడులు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ డబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం గౌరవాధ్యక్షులు పూజారి మల్లికార్జున, సాక్షి ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, సాక్షి విలేఖరి నందీప్, ఎన్ఎస్ఎల్ నాయకులు చెలిమప్ప, ఏపియూడబ్ల్యుజే జిల్లా కమిటి సభ్యులు పూజారి మల్లికార్జున, లక్ష్మన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హంద్రీ నీవా ఉమ్మడి అనంత జిల్లాకు వరం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మే 08, ప్రభాతవార్త

హంద్రీనీవా ప్రాజెక్టు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఒక వరం లాంటిదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు పూర్తిగా వస్తే సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని 193 చెరువులతో పాటు రెండు రిజర్వాయర్లకు కృష్ణా జలాలు అందిస్తే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఎంతో ఆలోచించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కాలువ వెడల్పు నిర్మాణం పూర్తి అవుతే నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని అన్నారు. జీవితాంతం ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఘనంగా స్వాగతం పలకాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లాలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం వద్ద గురువారం హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమం తో పాటు బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించడానికి సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ కు ఉదయం 10.50 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానంలో రానున్నట్లు తెలిపారు. ఇక్కడి నుంచి అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయాపురం హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమానికి 11.30 గంటలకు హాజరవుతారని తెలిపారు.

బాల్య వివాహాలు చట్టవిరుద్ధం...

రాయదుర్గం రూరల్, మే 08 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ఆరోగ్య విద్యాబోదకుడు కెంచే లక్ష్మినారాయణ

బాల్య వివాహాలు అనాగరిక చర్యలని చిన్న వయసులో చదువులను దూరం పెట్టి 18ఏళ్ల లోపు ఆడపిల్లలకు పెళ్లి చేయడం అనాగరికమని,చట్ట విరుద్ధమని ఆరోగ్య విద్య బోదకుడు కెంచే లక్ష్మినారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వడ్రహోన్నూరు గ్రామంలో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై టీనేజ్ బాలికలకు అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సదస్సులో బాల్యంలోనే పెళ్లి జరిగి ఇబ్బందులు పడుతున్న బాలికలతో మాట్లాడించారు. వారు తాము పొరపాటు చేశామని, ఏ బాలిక పొరపాటు చేయవద్దని బాగా చదువుకుని 18ఏళ్ల నిండిన తర్వాత వివాహం చేసుకోవాలని తమ సొంత కాళ్లపై నిలబడాలని వారు కోరారు. అనంతరం కిషోర బాలికలతో తాము చదువుకుంటామని చిన్న వయస్సు పెళ్లిళ్లు వ్యతిరేకిస్తామని తెలుపుతూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆరోగ్య పర్యవేక్షకుడు రామాంజినేయులు, ఏఎన్ఎం ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

లేపాక్షి, మే 8 ప్రభాతవార్త:

మండలంలోని మండల ప్రజలు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ వారు బియ్యం కార్డు కు సంబంధింత సేవలు పునః ప్రారంభించడం జరిగిందన్నారు. కొత్తవి, చేర్పులు మార్పులు తొలగింపూ వంటివి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కుందుర్పి జడ్పిటిసికి తీవ్ర గాయాలు

ట్రాక్టర్‌ను ఢీకొని ద్విచక్రవాహనం డ్రైవర్ రాజు మృతి

కుందుర్పి, మే 08, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రాధ స్వామి

ప్రమాదానికి గురైన ట్రాక్టర్,

కుందుర్పి మండల కేంద్రం కస్తూర్బా గాంధీ పాఠశాల సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వైసిపీ జడ్పిటిసీ రాధాస్వామికి కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. రాళ్ళ లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని, విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న రాధాస్వామి రాజు, ట్రాక్టర్ డ్రైవర్ లకు తీవ్ర గాయాలయ్యాయి. అయితే గాయాలపాలైన ద్విచక్ర వాహనం డ్రైవర్ రాజు ను మెరుగైన చికిత్స అందించేందుకు 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఏఎస్ఐ వెంకటేశులు విచారణ చేపడుతున్నట్లు తెలుస్తుంది.

మాజీ ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపిన పంచాయతీ రాజ్ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు.

అనంతపురం రూరల్, మే 08 ప్రభాతవార్త

మూలి లోక్నాథ్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం.

రాప్తాడు నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులుగా నియమించబడిన మూలి లోక్నాథ్ రెడ్డి, మండల, గ్రామ వైసిపి నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ని కలిసి ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నియోజవర్గంలో గల సర్పంచులు ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధుల సమస్యలపై పోరాటం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు నియోజకవర్గంలో పార్టీ మరింత పటిష్టంగా ముందుకు సాగే విధంగా గ్రామాల్లోని అందర్నీ కలుపుకొని ముందుకు సాగాలని పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు మూలి లోకనాథ్ రెడ్డికి తెలియజేశారు. తప్పకుండా నియోజకవర్గంలో పార్టీ పటిష్టకు నా వంతు కృషి చేసి పార్టీ నీ మరింత బలోపేతం చేయడానికి జరుగుతుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ను వారు సన్మానించారు, అనంతరం నూతనంగా ఎన్నికైన ముల లోకనాథ్ రెడ్డిని, మాజీ ఎమ్మెల్యే, మండల స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో కంబదూరు యువకునికి గాయాలు

కళ్యాణదుర్గం సమీపంలో ఐచర్ వాహనం బోల్తా

కంబదూరు, మే 08, ప్రభాతవార్త

ప్రమాదానికి గురైన ఐచర్ వాహనం

కళ్యాణదుర్గం మండలం కామక్క పల్లి గ్రామ సమీపంలో బుధవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. కళ్యాణ దుర్గం నుంచి కంబదూరు వైపునకు వెళ్తున్న ఐచర్ వాహనానికి బైక్ అడ్డుగా వచ్చింది. దానిని తప్పించ బోయి ఐచర్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో కంబదూరుకు చెందిన డ్రైవర్ నీలకంఠకు తీవ్ర గాయాలయ్యాయి. కళ్యాణదుర్గం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రతి రైతుమట్టినమూనా చేయించి నాణ్యమైన పంటలు సాగు చేయాలి-ఏవో రమాదేవి

తాడిమర్రి మే 8 ప్రభాతవార్త

మట్టి నమూనా సేకరిస్తున్న వ్యవసాయ అధికారిని రమాదేవి

మండలంలో ప్రతి రైతు తమ పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి నాణ్యమైన పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని రమాదేవి రైతులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని మర్రిమాకులపల్లి గ్రామంలో మట్టి నమూనా సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 వ సంవత్సరానికి సంబంధించి మట్టి నమూనా సేకరణ కార్యక్రమం మండల వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని ఇదే విధంగా అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో 973 మట్టి నమూనాలను మే నెల ఆఖరు లోగా సేకరించడం జరుగుతుందని అన్నారు. భూసార పరీక్ష ఆధారంగా భూమి యొక్క పోషక లోపాలను గమనించుకుని దానికి అనుగుణంగా పంటకు అవసరమైన మేరకే ఎరువులను వాడుతూ తద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని రైతులకు సూచించారు. అంతే కాకుండా అధిక మోతాదులో ఎరువుల వాడకం తగ్గించి తద్వారా పంటపై అనవసర పెట్టుబడి తగ్గడం జరుగుతుందని తెలిపారు. మట్టి నమూనా సేకరణ తర్వాత వాటిని భూసార పరీక్షా కేంద్రానికి చేర్చి పరీక్ష అనంతరం భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని అంతే కాకుండా ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి మట్టి నమూనా తీయించుకోవాలని తెలిపారు.

ఆపరేషన్ సింధూరను స్వాగతిస్తున్న బిజెపి నాయకులు.

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు.

కణేకల్లు, మే 08 ప్రభాతవార్త:

పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత్ వైమానిక మిసైల్ ద్వారా జరిపిన దాడులను కణేకల్లు మండల బిజెపి అధ్యక్షులు తిప్పేస్వామి, మాజీ మండల అధ్యక్షులు మల్లయ్యచౌదరి, విశ్వహిందూ పరిషత్ రవి, జీవన్ ఇతర నాయకులు స్వాగతించారు. గురువారం బిజెపి మండల కన్వీనర్ తిప్పేస్వామి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరతో ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులను మట్టు పెట్టిందని, హహాల్గాం ఉగ్రదాడికి భారతమాత నుదుటిపైన జరిగిన దాడిగా భావించి ఆ రక్తాన్ని సింధూరంతో పోల్చుతూ ప్రధాన మంత్రి ఈ ఆపరేషన్కు సింధూర అనే పేరు పెట్టడం జరిగింది. హిందువుల హైందవ మహిళలకు సింధూరంను భారతదేశం అంతటా హర్షిస్తుందన్నారు. సింధూరం అంటే భారత సంప్రదాయంతో ఒక స్త్రీ మహిళ తన భర్త బ్రతికి ఉన్నప్రతికగా ఆమె నుదుటిన సింధూరం ఆమె గౌరవానికి భద్రతకు సంప్రదాయానికి హిందుత్వంలో భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగా భావిస్తారు మన హిందువులు ఉగ్రవాది దాడులు జరగకుండా మన దేశ ఆర్మీ వారు పాకిస్తాన్ కి సరైన గుణపాఠం నేర్పారు. ఆర్మీ సోదరులందరికి మా వందనాలు సెల్యూట్, అలాగే పాకిస్తాన్ ఉగ్ర భూతాన్ని తరమికొట్టాలి, భారత ఆడపడుచులకు తండ్రిలాగా పెద్ద లాగా ఉన్న మన దేశ ప్రధానమంత్రి మోడీ మన ఇండియన్ ఆర్మీకి మనమందరం వారికి అండగా నిలిచి మద్దతు తెలపాలని మన మంతా వారికి సహకరించాలని బిజెపి నాయకులు తెలిపారు.

ఆర్‌డిటిపై కేంద్రం ధోరణి మారాలి -కె.ఎ.పాల్

కొత్తచెరువు, మే 08, ప్రభాతవార్త

విలేకరులతో మాట్లాడుతున్న కె.ఎ.పాల్

ఆర్‌డిటి సంస్థలకు ఎఫ్ఆర్‌సిఎ అనుమతులు లేకుండా చేయడం దారుణమని ఇప్పటికైన ఆర్‌డిటిపై కేంద్రం ధోరణి మారాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.ఎ.పాల్ పేర్కొన్నారు. గురువారం శ్రీసత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు మండలం, పోతులకుంట గ్రామంలో వి.సి.శ్రీనివాసరెడ్డి, గోవింద రెడ్డిల ఇంటికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఆర్డిటి సేవలు సంస్థలు దాదాపు 45 సంవత్సరాలుగా 25 లక్షల కుటుంబాలకుపైగా సేవలు అందిస్తోందని, వేల మందికి చదువు చెప్పి, మందికి ఇల్లు కట్టి వేల మందికి ఉద్యోగాలు ఇచ్చి వందల మందిని విదేశాలు పంపించి కులమతాలు బేధాలు లేకుండా కాపాడుతూ వస్తోందన్నారు. అయితే ఆర్‌డిటి ఇక్కడ సేవలు చేయకుండా విదేశాల నుంచి డబ్బు లేకుండా స్తంభింపజేసి వేలుకోట్లు ఆస్తులను దోచుకోవాలని బిజెపి టిడిపి, జనసేన పార్టీ వాళ్ళు కుట్ర చేస్తున్నట్టు ఆరోపించారు. ఆర్డిటికి 30 రోజుల నుంచి 60 రోజుల్లో అనుమతులు ఇప్పిస్తానని, తెలంగాణ రాయలసీమ అనంతపూర్ కర్నూలు చిత్తూరు కడప జిల్లాలో ఆర్డిటి చేసిన సేవకు నేను అన్ని విధాల తోడ్పాటు అందించడానికి వచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం అనంతపూరంలో హెల్త్ వర్కర్స్ ధర్నా చేస్తుంటే వారికి వెళ్లి మద్దతు ఇచ్చి వారిని రెగ్యులర్ చేయమని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఇక్కడ గ్రామాలు చూసినా రోడ్లు చూసిన పరిస్థితులు చూసిన ఇప్పుడున్న టిడిపి వైసిపి రెండు పార్టీల ద్వారా న్యాయం జరగలేదని ప్రజాశాంతి పార్టీని అధికారంలో తీసుకురావాలని పిలుపునిచ్చారు. 7569441275 నెంబర్‌కు గ్రూపులు చేయాలని, తద్వారా పార్టీని బలోపేతం చేసి ప్రజల అప్పులు తీరేందుకు, ఉచిత విద్య వైద్యం రావాలని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాల్ని ఊబిలో నుంచి బయటికి తీయాలంటే ఒక్క డాక్టర్ కే ఏ పాలికే సాధ్యమౌతుందన్నారు. గనుక ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటిస్తున్నట్లు తెలియజేశారు.

ఘనంగా వీరబ్రహ్మం రథోత్సవం

రథోత్సవాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, మే 8 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో ఘనంగా వీర బ్రహ్మం స్వామి రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో విరుపాక్షి పీఠాధిపతి అయిన ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వీరబ్రహ్మం స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మండలంలోని భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన వారందరికీ తీర్థప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. అందులో భాగంగా ఊరథోత్సవాన్ని పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి రాత్రికి భజన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఆలయ సిబ్బంది తెలిపారు.

రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోండి

బెలుగుప్ప, మే 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో గురువారం షర్మిల 7వ తేది నుంచి రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని యాప్ ఓపెన్ అయిందని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ.. ఈ రేషన్‌కార్డులకు సంబంధించి ఏడు సర్వీసులను గ్రామ సచివాలయంలోనే దరఖాస్తు చేసుకోవచ్చని కుటుంబంలో రేషన్‌కార్డులో చేర్పులు, మార్పులు, స్పెల్లింగ్ మిస్టేక్, విభజన, కుటుంబంలో ఉండే వ్యక్తుల పేర్లు తప్పుగా ఉంటే కూడా సరిదిద్దు కోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి కుటుంబం మండలంలో ఈ రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈకెవైసి 1730 ఉన్నాయని అందుకోసమే ఈ రేషన్‌కార్డులలో తప్పులు ఉండటం వల్ల సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

నర్సాపురం భూమిని కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం

బెలుగుప్ప, మే 8 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో నర్సాపురం గ్రామంలో న్యూరైల్వే స్టేషన్ ఏర్పాటు చేసుకోవడానికి కళ్యాణదుర్గం నుంచి ఆవులదట్ల రైల్వే స్టేషన్ నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వారు ఆ గ్రామంలో రైతుల నుంచి 16.34ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఒక్కొక్క ఎకరాకు 12 లక్షల చొప్పున 11 మంది రైతులకు కళ్యాణదుర్గం ఆర్డిఓ వసంతబాబు, తహశీల్దారు షర్మిల, ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ స్టేషన్ నిర్మించడానికి గ్రామ ప్రజలు కూడా ఎంతో సహకరించారని ఆర్డిఓ తెలిపారు.

7 గంటలకు హైగా... రోడ్డుపైనే అంగన్వాడీ పాల ప్యాకెట్లు

సూపర్వైజర్ల పర్యవేక్షణ, అంగన్వాడీల నిర్లక్ష్యం

100 ప్యాకెట్స్ పౌష్టికాహార పాలు నడి రోడ్డు పాలు

గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ గంగాదేవి పల్లిలో ఘటన.

గోరంట్ల మే 8 ప్రభాతవార్త

రోడ్డు పక్కన అట్ట బాక్సుల్లో ఉన్న పాల ప్యాకెట్లు

ఐసిడిఎస్ సూపర్వైజర్ల పర్యవేక్షణ కొరవడి అంగన్వాడి టీచర్ల నిర్లక్ష్యం వెరసి ప్రభుత్వం అంగన్వాడి పిల్లలకు గర్భవతులకు అందించే పౌష్టికాహార పాలు క్షేత్రస్థాయిలో సకాలంలో వారికి అందక అంగన్వాడి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నాయని తీవ్రస్థాయి లో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటనకు నిదర్శనంగా గోరంట్ల మండలంలోని బూదిలి పంచాయతీ పరిధిలోని గంగాదేవి పల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. గ్రామంలోని అంగన్వాడి సెంటర్ కు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పాల ప్యాకెట్ల బాక్సులు గురువారం సరఫరాదారులు గ్రామంలోని ప్రధాన రహదారి వద్దగల ఒక దుకాణం వద్ద 5 బాక్సులతో కూడిన అట్ట పెట్టారు అక్కడ పెట్టారని, అందులో ఒక్కో బాక్సులు అర లీటర్ కి సంబంధించిన 20 ప్యాకెట్లు ఉన్నాయని మొత్తం 100 ప్యాకెట్లు అందులో ఉన్నప్పటికీ మధ్యాహ్నం ప్రాంతంలో అక్కడ పెట్టి వెళ్లిపోయారని రాత్రి 9:00 అయినప్పటికీ అంగన్వాడి సిబ్బంది ఎవరు తీసుకెళ్లలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పాల ప్యాకెట్లు అంగన్వాడి సెంటర్ల వద్ద డెలివరీ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా ప్రధాన రహదారిలోని ఒక అంగడి వద్ద సరఫరాదారులు బాక్సులు అక్కడ దింపేసి వెళ్లిపోయారని బాధ్యత గల అంగన్వాడీ టీచర్లు వాటి నిర్లక్ష్యంగా అక్కడే పెట్టేయడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అయితే మరోవైపు అంగన్వాడి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని ఉన్నతాధికారుల పర్యవేక్షణ పొరపడిందని వాటిని ఆసరాగా చేసుకున్న అంగన్వాడి సిబ్బంది ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అంగన్వాడి పిల్లలకు మరియు గర్భవతులకు అందాల్సిన పౌష్టిక ఆహారం అర్హులకు అందక ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ నిర్లక్ష్యానికి కారకులైన్

ఆర్టీటీని పేదలకు దూరం చేయడానికి కేంద్రం కుట్రలు చేస్తోంది

- నాల్గో రోజు రిలే దీక్షలో కన్వీనర్ సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మే 8 ప్రభాతవార్త

ఆర్టీటీని పేదలకు దూరం చేయాలనే కేంద్ర ప్రభుత్వం కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి పిలుపునిచ్చారు. ఆర్టీటీ ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నాలుగో రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ముఖ్య అతిథులుగా మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సుగమంచి సురేష్ బాబు, న్యాయవాది గౌని నాగన్న, మాల సంక్షేమ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కోట్ల గంగాధర్ విచ్చేసి మాట్లాడుతూ.. ఆర్టీటీ ఉమ్మడి జిల్లాకు రావడం అదృష్టంగా భావించామని అయితే కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులు చూస్తుంటే బాధ కలిగిస్తోందన్నారు. పేద ప్రజలను ఆదుకొని అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆర్టీటీపై ఎందుకంత కక్ష అన్నారు.

విదేశాల నుండి వస్తున్న నిధులను ఆపకుండా ఎఫ్‌సి ఆర్ఏ రెన్యువల్ జరిపి సేవలు పునరుద్ధరించేలా కేంద్రం చొరవ చూపాలన్నారు. ఆర్టీటీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందరి భాగస్వామ్యం తో ఆర్టీటీని కాపాడుకోవాలన్నారు. అలాగే అఖిలపక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఆర్టీటీపై కేంద్రం ప్రభుత్వం శరుతులను వెనక్కి తీసుకునే విధంగా మాట్లాడాలని కోరారు. ఆర్టీటీకి ఏర్పడిన అడ్డంకులను తొలగించుకో వడానికి ఎంతటి పోరాటాలకైనా సిద్ధపడ తామన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు ఓబులేసు, డిస్కవరీ అనిల్ కుమార్, ఫైట్ ఫర్ రైట్స్ అధ్యక్షులు కేపీ రాజు, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షఫీ, జై భీమ్ సేన బికేస్ ఆనంద్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ చిన్న ఆంజనేయులు, బేడ బుడగ జంగం అంజి, ఆశ్రయ అనాథాశ్రమం కృష్ణారెడ్డి, లెప్రసి సంఘం రామచంద్రరెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పూసల సంఘం తిక్కన్న, మధు, ఉరుముల సంఘం ఉరుములరాము, కళాకారులు తరిమెల రాజు, వెంకటేష్, జేఏసీ నాయకులు భీంసేనరావు, సాకే గోవర్ధన్, రామకృష్ణ, నారాయణస్వామి, రాకెట్ల సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కన్వీనర్ సాకే హరి

II వేల క్యూసెక్కుల సామర్థంతో హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పనులను చేపట్టాలి

సీఎంకు ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక" బహిరంగ లేఖ..!

అనంతపురం, మే 8, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం జిల్లాలో హంద్రీనీవా మొదటి దశ విస్తరణ పనుల పరిశీలనకై ఈనెల తొమ్మిదో తేదీన వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక తరపున బహిరంగ లేఖ రాశారు. వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి రమణ, జిల్లా అధ్యక్షులు జి నారాయణ రెడ్డి, ఇతర నాయకులు చాకలి శ్రీరాములు, వై ఆర్ కృష్ణ బోయ శ్రీరాములు, సాకే ఆదినారాయణ తదితరులు సీఎంకు గురువారం అనంతపురం నుంచి లేఖ రాశారు. బహిరంగ లేఖలో వివరాలను విలేకరుల సమాజంలో వేదిక నాయకులు ఈ క్రింది విధంగా వివరించారు. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కలిగి ఎడారి ఛాయలు ఏర్పడి, అత్యంత వెనుకబడిన జిల్లాగా పేరుగాంచిన అనంతపురం జిల్లాను గురించి మీకు తెలియనిది కాదు.అలాంటి ఈ జిల్లాకు హంద్రీనీవా జీవనాడి అని కూడా మీకు తెలుసు.అలాంటి హంద్రీనీవా మొదటి దశ పనులు 2012లోనే పూర్తి అయినా పంట కాలువలు ఏర్పాటు చేయక పోవడం వల్ల బాగా వర్షాలు పడిన సంవత్సరంలో 40 టీఎంసీలు నీరు వచ్చినప్పటికీ 13 సంవత్సరములుగా నేరుగా ఒక్క ఎకరా ఆయకట్టుకు కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి, అలాంటి పరిస్థితులలో ఈ కాలువ జిల్లాకు తగినంత ప్రయోజనకరంగా లేదు. కారణం కాలువ పూర్తి సామర్థం లేకపోవడమే. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, తమరి నాయకత్వం లో మొదటి దశ కింద కాలువ వెడల్పు పనులు,రెండవ దశ కింద లైనింగ్ పనులకు దాదాపు 1500 కోట్లు కేటాయించి పనులు వేగంగా చేపట్టడం సంతోషం. అయితే వరద జలాల ఆధారంగా నిర్మించిన ఈ ప్రాజెక్టుకు వరద కాలం లోనే నీరు తెచ్చుకోవాలి. అలాంటప్పుడు కృష్ణా నదికి వరద గ్యారెంటీ40 రోజులు మాత్రమే, అందువల్ల రోజుకు ఒక టీఎంసీ ప్రకారం తెచ్చుకోగలిగితేనే 40 రోజులలో 40 టీఎంసీలు తీసుకునేందుకు అవకాశం ఉంది. అలాంటప్పుడు ప్రధాన కాలువను పదివేల కోట్లు కేటాయించి 11 వేల క్యూసెక్కుల సామర్థం తో విస్తరణ చేసి లైనింగ్ పనులు చేపట్టాలి.అలాంటిది 3850 క్యూసెక్కులతో వెడల్పు చేయడం ఏమాత్రం ఉపయోగకరముగా ఉండదు. తరువాత రెండవ దశ ప్రధాన కాలువ జీడిపల్లి నుంచి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ వరకు తగినంత వెడల్పు చేయ కనే ,లైనింగ్ చేయడం అంటే భవిష్య త్తులో ఆ కాలవను డిస్ట్రిబ్యూటరీగా మార్చ డమే.కావున మల్యాల నుంచి బ్రాంచ్ కెనాల్ వరకు మొదటి రెండవ దశల ప్రధాన కాలువలను 11 వేల క్యూసెక్కుల సామర్థంతో వెడల్పు చేసి లైనింగ్ చేయాలి. అలాగే ఇందులో భాగమైన మడకశిర బ్రాంచ్ కెనాల్ 1500 క్యూసెక్కుల సామర్థంతో చేపట్టాలి. అలాగే గత వైసిపి ప్రభుత్వం, గాలేరునగరిని,హంద్రీనీవాకు అనుసంధానం చేయడం అనే కార్యక్రమం ద్వారా చిత్తూరు జిల్లాకు హంద్రీనీవా ద్వారా పోవాల్సిన నీటిని ఆదా చేయడం వల్ల అనంతపురం జిల్లాలో ఆయ కట్టు పెరగడంతో పాటు భూగర్భ జలాలు పెరగడం, తాగునీటికి కొదవ ఉండదు, అందువల్ల,గాలేరునగరి, హంద్రీనీవా అనుసంధాన పనులను కూడా వేగవంతం చేయాలి. వీటన్నిటి కంటే ముఖ్యమైనది కృష్ణా జలాల పునః పంపిణీ జరిగితే రాయలసీమ ప్రాజెక్టు లన్నీ నీళ్లు లేని ప్రాజెక్టులుగా మారి పోతాయి,హంద్రీనీవా పరిస్థితి కూడా అంతే.కావున బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు మన వాదనలు బలంగా వినిపించాలి అని ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ప్రత్యేకంగా సీఎంకు విజ్ఞప్తి చేస్తోంది..

మాట్లాడుతున్న ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక నాయకులు

విద్యార్థుల కళాశాలకి రాకపోతే డబ్బులు వసూలు చేస్తున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాల యాజమాన్యం

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల వద్ద ధర్నా

- ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఉమా మహేష్

అనంతపురం న్యూటౌన్, మే 8 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులతో కళాశాలకు రాకపోతే విద్యార్థులు ఉండే డబ్బులు వసూలు చేస్తున్న దాన్ని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఐటిఐ కళాశాల వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మంజునాథ్, ఉమా మహేష్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులతో ఒక్క రోజు అప్సెంట్ అయితే 200 చొప్పున వారం రోజులు అప్సెంట్ అయితే ..1000 చొప్పున వసూలు చేసున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మాయమాటలు చెప్పి మీకు హాజరు శాతం 100కి 100 వచ్చేలా చేస్తాం ఒక్కరోజు అప్సెంట్ అయితే 200 కట్టండి వారం రోజులు అప్సెంట్ ఐతే వేయి రూపాయలు ఇవ్వండి అనే విధంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాల యాజమాన్యం వ్యవహరిస్తుంది. ఐటిఐ కళాశాలలో ఫ్యాన్లు లేకపోయినా లైట్లు పనిచేయకపోయినా వాటికి విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేయడం దారుణమని మండిపడ్డారు. కాబట్టి తక్షణమే ప్రిన్సిపాల్ గారు ఎవరైతే డబ్బులు వసూలు చేశారో ఆ ఉపాధ్యాయుల పైన చర్యలు తీసుకోనీ ఉపాధ్యాయులును సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి నాని నగర సహాయ కార్యదర్శి సమీర్ సాయి ప్రవీణ్ బాబు జాన్ ప్రశాంత్ సుపియన్ కళాశాల విద్యార్థులు జగన్ కిరణ్ ప్రేమ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఎ రెన్యువల్ పునరుద్ధరణ చేయండి

- ఆర్‌డిటికి విదేశీ నిధులు వచ్చే విధంగా చూడండి - సిఎంను కలిసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ

అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్డిటి) సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఎ కింద వివిధ దేశాలనుంచి అందే సహాయానికి సంబంధించి రెన్యూవల్ పునరుద్ధరణ చేసేందుకు తగుచర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబునాయుడును గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామ కృష్ణ కలిసిన సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా సీఎంకు వివరిస్తూ.. 1969లో విన్సెంట్ ఫెరర్ దంపతులచే రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ఆంధ్రప్రదేశ్లఉని అనంతపురం జిల్లాలో స్థాపించబడింది. గ్రామీణ ప్రాంతాల్లోనే పేదరికం, బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి, సమాన అవకాశాలు, సంపదను అందరికీ అందించడానికి ఈ సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థను ఏర్పాటు చేసిన తర్వాత కరువు పీడిత ప్రాంతాల్లో ఫుడ్ ఫర్ వర్క్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. తద్వారా వేలాదిగా బావులు తవ్వటం, లక్షలాది గృహాల నిర్మాణం, కుష్ఠు వ్యాధి కేంద్రం స్థాపన వంటి పనులు చేపట్టిందన్నారు. తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభించి కూలీలను రైతులుగా మార్చడంలో సహాయ పడిందన్నారు. గ్రామీణ సమాజాల్లో పేదరికం, బాధలు, అన్యాయాలను తొలగించి, స్థిరమైన అభివృద్ధి ద్వారా సమాజాన్ని సాధికారపర్చడం, మహిళలు, పిల్లలు, వైకల్యం ఉన్న వ్యక్తులు, గిరిజన వర్గాల అభివృద్ధి కోసం ఆర్‌డిటి సంస్థ ప్రత్యేక దృష్టి సారించింది. విద్య, వైద్య, గృహ నిర్మాణం, స్థిరమైన జీవనోపాధి, సాంస్కృతిక-క్రీడా కార్యక్రమాల ద్వారా పేదల అభ్యున్నతికి తీవ్రంగా కృషి చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాలను మెరుగు పర్చడానికి మొబైల్ లైబ్రెరీలు, ట్యూషన్ స్కూళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా స్కాలర్‌షిప్లను అందిస్తోందన్నారు. బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్‌లలో రెండు సెకండరీ ఆసుపత్రులు, ఒక ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్ స్థాపించిందన్నారు. రోజువారీ 3వేల మంది పేదవారు ఈ ఆసుపత్రుల సేవలను వినియోగిస్తున్నారన్నారు. మహిళల ఆర్థిక సావలంభన కోసం ఆదాయ ఉత్పత్తి కార్యక్రమాలు, వృత్తి శిక్షణలు, మహిళల భద్రత, సమానత్వం కోసం కార్యక్రమాలు నిర్వహించింది. వైకల్యంతో బాధపడుతున్న వారి కోసం కమ్యునిటీ బేస్డ్ రిహాబిలిటేషన్ సెక్టర్ స్థాపించి, కృత్రిమ అవయవాలు, పునరావాస కేంద్రాలు, ఉపాధి అవకాశాలు అందిస్తున్నదన్నారు. ఎకాలజీ సెక్టర్ ద్వారా నీటి, నేల పరిరక్షణ, అటవీ కరణ, హార్టికల్చర్ ప్రవేశ పెట్టిందన్నారు. 2012లో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పోరేషన్ గృహ నిర్మాణంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపు లభించిందన్నారు. ఫెరర్ మరణాంతరం ఆయన కుమారుడు మాంఫో ఫెరర్ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలో మన్ననలు పొందారన్నారు. పేదల సంస్థగా పేరొందిన ఆర్‌డి టి నెత్తిన కేంద్ర ప్రభుత్వం బాంబు పేల్చి నట్లైందన్నారు. ఫారిన్‌కాంట్రిబూ యషన్‌రెగ్యులేషన్ యాక్ట్ కింద వివిధ దేశాల నుంచి ఆర్డిటికి అందుతున్న సహాయా నికి సంబంధించి రెన్యూవల్ పునరుద్ధరణను నిలిపివేసిందన్నారు. ఫలితంగా భవిష్యత్తులో ఆర్డిటి నిధుల కొరతతో కొట్టుమిట్టాడే పరిస్థితి నెలకొందన్నారు. కావున తక్షణమే మీరు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, ఆర్డిటి సంస్థకు వివిధ దేశాల నుంచి ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ పునరుద్ధరించే విధంగా తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరారు.

ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద నేడు ధర్నా

అనంతపురం న్యూటౌన్, మే 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విద్యావ్యవస్థలో అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నేడు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా అన్ని జోన్లలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 1 నుండి 5 తరగతులతో మోడల్ ప్రాథమిక పాఠశాల లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలి. ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగిస్తూ 6 నుంచి 10 లేదా 12 తరగతుల ఉన్నత పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలి. 2. ప్రాథమికోన్నత పాఠశాలలో 6,7 తరగతులు ఉన్నచోట 4 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 6,7,8 తరగతులు ఉన్నచోట 6 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు విధానాన్ని కొనసాగించాలి తదితర డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ రాష్ట్ర కౌన్సిలర్ బి వెంకటరమణ జీవో కమిటీ కన్వీనర్ బాల రామ్మోహన్ జిల్లా నాయకులు హనుమంతు రామ మూర్తి ప్రసాద్ ఫక్రుద్దీన్ నస్రుల్లా మధుసూదన్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

సీఎస్ డిటి రమాదేవికొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి : సీఎస్డిటి రమాదేవి

అమడగూరు, మే 7 ప్రభాతవార్త అమ్మడుగూరు మండల ప్రజలు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సీఎస్డీటి రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ వారు బియ్యం కార్డుకు సంబంధింత సేవలు పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సేవలు ఈ నెల 7 తేదీ నుండి ప్రారంభమై నెల ఆఖరు వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు విధించిందన్నారు. రేషన్ కార్డు లో మార్పులు చేర్పులకు సంభందించి 7 సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. వీటిలో కొత్త రైస్ కార్డు, రైస్ కార్డులో సభ్యుల జోడింపు, రైస్ కార్డు విభజన, రైస్ కార్డు నుండి సభ్యుల తొలగింపు, రైస్ కార్డు లో చిరునామా మార్పు, రైస్ కార్డు లో తప్పు ఆధార్ సీడింగ్, రైస్ కార్డు సరెండర్ సేవలను అర్హులైన లబ్ధిదారులు సంబంధిత గ్రామ సచివాలయాలలో దరఖాస్తు ప్రక్రియ చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా పౌరసరఫరాల శాఖ వారు క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేయనుందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే 6 నెలల రేషన్ వివరాలు తెలుస్తాయన్నారు. స్మార్ట్ కార్డులో కుటుంబసభ్యుల పేర్లు స్పష్టంగా కని పిస్తాయని స్మార్ట్ కార్డుతో దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు ఉంటుందని అలాగే మండలంలో మొత్తం 9734 రేషన్ కార్డుదారులకు గాను 82 13 మంది కార్డు దారులు ఈకేవైసీ పూర్తి చేసుకున్నారని మిగిలిన 1521 మంది కూడా ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని, ఈ నెలతో గడువు ముగుస్తుందని కనుక ఇతర రాష్ట్రాలలో జిల్లాలలో ఎక్కడ ఉన్న తప్పని సరిగా ఈ కేవైసి చేసుకోవాలని, ఈ కేవైసి చేసుకోని వారికి రేషన్ కట్ ఔతుంది అని తెలియజేసారు, ముక్యంగా ప్రభుత్వం వారు ప్రారంబించిన బియ్యం కార్డు మ్యుటేషన్స్ ను అర్హులు అయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ రామనాథ రెడ్డి, సీఎస్డిటి రమాదేవి తెలియచేశారు.

సీఎస్డిటి రమాదేవి

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోండి

బుక్కరాయసముద్రం మే 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని గ్రామ సచివాలయ కేంద్రాలలో కొత్త రేషన్ కార్డులకు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని బుక్క రాయసముద్రం మండల తహశీల్దార్ పుణ్యవతి గురువారం పత్రికా ప్రకటన విడుదలచేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ పౌర సరఫరాల శాఖ కమిషనర్ విజయవాడ,అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని కొత్త రేషన్ కార్డు పొందాలన్న,రేషన్‌కార్డులో పేరు మార్చుకోవాలన్న హౌస్ హోల్డ్ మ్యాపింగ్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు.రేషన్‌కార్డులో కొత్తగా కుటుంబ సభ్యల పేర్లు ఎక్కించుకోవచ్చు,రేషన్ కార్డు వద్దనుకుంటే తొలగింపునకు దరఖాస్తు చేసుకోవచ్చు,కుటుంబ విభజనలో భాగంగా కొత్తరేషన్ కార్డు మంజూరు చేస్తారు.రేషన్ కార్డులో చిరునామా మార్చుకో వచ్చు,తప్పులున్న సరిచేసుకోవచ్చు, ఇతర రాష్ట్రాలనుండి వచ్చిన వలస కూలీలకు రేషన్ కార్డు లేకపోతే కొత్త కార్డు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది.మండల వ్యాప్తంగా అర్హులైన వారు కొత్తరేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

తహశీల్దార్ పుణ్యవతి ఫైల్‌ఫోటో

.డిఎస్సీ అభ్యర్థుల మానసిక క్షోభను దూరంచేయండి

- ఎస్.గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, మే 8 ప్రభాతవార్త

మొదటి టెట్ నోటిఫికేషన్ విడుదల చేయడం, టెట్ ఫలితాలు వెల్లడించిన తరువాత ఎస్సీ వర్గీకరణ వలన నోటిఫికేషన్ ఆలస్యం కావడం తరువాత నోటిఫికేషన్ విడుదలైన తరువాత రాష్ట్రంలో డిఎస్సీ పరీక్షకు సన్నద్ధమ వుతున్న లక్షల మంది అభ్యర్థులు ఆనందపడ్డారు. అయితేనోటిఫికషన్‌కు పరీక్షకు 45 రోజులు సమయం ఇవ్వడం, ఇంటర్, డిగ్రీలలో ఉత్తీర్ణత శాతం 50 శాతం ఇవ్వడం, గత ప్రభుత్వం నోటిఫికేషన్‌లో ఓసి అభ్యర్థులకు 44 సంవత్సరాలు, ఇప్పటి నోటిషికేషన్‌లోకూడా 44 సంవత్సరాలకే చూపించడం, డిఎస్సీ అభ్యర్థులలో తీవ్ర నిరాశకు గురిచేసిందని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.గైబువల్లి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున తదితర సమస్యలను పరిష్కరించి డిఎస్సీ అభ్యర్థుల మానసిక క్షోభను దూరం చేయాలని ఆయన అందులో పేర్కొన్నారు.

ఎస్.గైబువల్లి

వేసవి విజ్ఞాన శిక్షణ శిభిరంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

- జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ

శింగనమల, మే 8 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాలలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిభిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి పి.రమ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో 8వ రోజు శింగనమల శాఖ గ్రంథాలయంలో పుస్తక పఠనం, పుస్తక సమీక్ష, ఇండోర్ గేమ్స్, చెస్, టెన్నిక్యాట్ రింగ్, స్కిప్పింగ్, రోప్ నిర్వహించడం జరిగిందని, శింగనమల గ్రంథాలయ అధికారి జి.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనం, సమ్మర్‌క్యాంపు గురించి పలు విషయాలను వివరించారు.

రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ

పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

పాక్ ఉగ్రస్తావరాలపై భారత్ సైనికుల దాడి అభినందనీయం

- తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి మాసుల్ చంద్రమోహన్

శింగనమల, మే 8 ప్రభాతవార్త

పాక్ ఉగ్రవాద స్థావరాలపై భారత్ సైన్యం చేసిన ఆపరేషన్ సింధూర్ దేశ ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపిందని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసుల్ చంద్రమోహన్ పేర్కొన్నారు. ప్రపంచానికి భారత్ సత్తా తెలిపారని పహల్గాం ఉగ్రదాడికి భారత సైన్యం ధీటుగా బదులిచ్చిందని, ఉగ్ర మూకలను ఏరివేయాలన్నారు. ఇందుకోసం దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ప్రజలందరి మద్దతు ఉంటుందని తెలిపారు.

టిడిపి నేత భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నార్పల మే 08, ప్రభాతవార్త నార్పల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పోతులయ్య అనారోగ్య కారణంగా గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మండల టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు, టిడిపి నాయకులు ఆకుల విజయకుమార్ బాబు పోతులయ్య భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతి చెందిన పోతులయ్య కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం అవగాహన కార్యక్రమం

గార్లదిన్నె మే 08ప్రభాతవార్త : మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గురువారం రైతులకు అనంతపురము వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.రవి, భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి పి.శ్రీనాథ్ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి పి . సోమశేఖర్ ల ఆధ్వర్యంలో మట్టి పరీక్షలు ఆధారంగా ఏ విధంగా ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి అను అంశం మీద శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి, అనంతపురము వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. రవి, మండల వ్యవసాయ అధికారి సోములు సంయుక్తంగా మాట్లాడుతూ గార్ల దిన్నె మండలానికి మట్టి పరీక్ష నమూనాలు (సాయిల్ సాంపిల్స్) మొత్తం 780 ఉన్నాయని వివరణ ఇస్తూ ఈ శిక్షణా కార్యక్రమాలు కేంద్రం మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖలు అమలవుతున్న భూసార పరిరక్షణ పథకంలో భాగంగా జరుగుతున్నాయని రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఆరుతడి పంటలకు 3 సంవత్సరములకు ఒకసారి, నీటి వసతితో పండే పంట భూములకు ప్రతి 3 పంటలకు ఒకసారి ఖచ్చితంగా మట్టి పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు.

మట్టి నమూనాలను ఏ విధంగా సేకరిం చాలి అని రైతులకు తెలుపుతున్న జిల్లా అధికారులు

పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ఫ్లై విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీ

అనంతపురం కలెక్టరేట్ మే 8 ప్రభాతవార్త

ఈరోజు అనగా 08.05. 20 25న, అనంతపురము అనంతపురము ప్రాంతీయ నిఘా అధికారి అయిన వై .బి. పి. టీ. ఏ. ప్రసాద్ ఆదేశాల మ

04ATP08_04ATP08.qxd 08-05-2025 PM 11:06 Page 1

రుణం తీసుకున్న ప్రతి మహిళ క్రమం తప్పకుండా చెల్లించాలి

- ప్రైవేటు రుణాలు తీసుకుని మహిళలు మోసపోవద్దు.. పరిటాల సునీత - 3.41 కోట్ల స్త్రీ నిధి రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత - ప్రజలు ఒక్కసారి చేసిన తప్పువల్ల రాష్ట్రం అధోగతిపాలైంది - ఈనెలలోనే అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవా

రామగిరి, మే 8 ప్రభాతవార్త

స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాన్ని క్ర మం తప్పకుండా చెల్లించాలని..రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో డీ.ఆర్.డీ.ఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 106 సంఘాల్లోని 398మంది మహిళలకు 3.41కోట్ల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఏ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ఒకప్పుడు వంటిళ్లు, పొలం పనులు తప్ప వేరే లోకం తెలియని మహిళలను పురుషులతో సమానంగా వ్యాపారం చేసే స్థాయికి తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనన్నారు. అప్పట్లో మహిళ ల్ని చూసి మగవాళ్ల ఎగతాళి చేసే వారని.. కానీ ఇప్పుడు వారు కూడా మహిళల మీద ఆధారపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పుడు తీసుకున్న రుణాన్ని క్రమం తప్పకుండా చెల్లించాలని సూచించారు. ఈ రుణాలను ఇంట్లో వస్తువులు కొనుగోలు చేసేందుకు కాకుండా స్వయం ఉపా ధి కోసం వినియోగించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ఒక్కొక్క మహిళకు 10వేల రూపాయలు పసుపు కుంకుమ డబ్బు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఆ ఎన్నికల్లో మోసం చేశారని..ఆతర్వాత ఐదే ళ్లు ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో అందరూ చూశారన్నారు. అప్పుడే ముఖ్య మంత్రిగా మళ్లీ చంద్రబాబు వచ్చి ఉండి ఉంటే హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేసి. .పేరూరు జలాశయానికి నీరు కూడా వచ్చేదన్నారు. రాష్ట్రం అధోగతి పాలైందని తెలుసుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబును తెచ్చుకున్నామన్నారు. కచ్చితంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారన్నారు. ఈ నెలలోనే అమ్మకు వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా వారందరికీ 15వేల చొప్పున అలాగే అన్నదాత సుఖీభవ డబ్బు ప్రతి రైతుకు అందుతుందన్నారు. కొత్త రేషన్ కార్డులకు కూడా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచిం చారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చున్నారు. మరోవైపు కొత్త పింఛన్లు కూడా త్వరలోనే వస్తాయని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రైతులు సహకరిస్తేనే ఎక్కడైనా పారిశ్రామికాభివృద్ధి సాధ్యం

- ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత - దాదులూరులో ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించిన సునీత, శ్రీరామ్ - గతంలో లాగా పారిశ్రామికవేత్తలను బెదిరించాలని చూస్తే ఊరుకోం.. పరిటాల సునీత - కొత్త ఆలోచనలు, టెక్నాలజీ సాయంతో ముందుకెళ్దామన్న పరిటాల శ్రీరామ్

కనగానపల్లి, మే 8 ప్రభాతవార్త

ఏ ప్రాంతానికైన పరిశ్రమలు రావాలంటే.. రైతుల సహకారం ఉంటేనే సాధ్యమవుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం దాదులూరు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల పార్క్(ఎంఎస్ఎంఈ)కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, ధర్మవరం ఆర్డీఓ మహేష్ ఇతర ముఖ్య అధికారులు, నాయకులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ఒకప్పుడు ఈ ప్రాం తంలో కియా పరిశ్రమ ఏర్పాటు చేయాల్సి ఉండేదని.. కానీ ఆ రోజు రైతులు పంటలు కోల్పోతామని.. భూములు ఇచ్చేందుకు నిరాకరించార న్నారు. అది పెనుకొండ ప్రాంతానికి వెళ్లి అక్కడ ఎంత అభివృద్ధి జరిగిందో అంతా చూశారన్నారు. ఆరోజు కియా ఇక్కడికి వచ్చి ఉంటే.. పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. కానీ ఇదే ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. దాదులూరు ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు అన్ని విధాలు గా అనువుగా ఉన్న ప్రాంతమన్నారు. యువతకు ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే ఆ ప్రాంతానికి పరిశ్రమలు రావాలన్నారు. మండలా నికి పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం ఎలా ఉంటుందో అలాగే ఒక ఎంఎస్ఎంఈ పార్కు కూడా ఉంటే.. ఈ ప్రాంత రూపు రేఖలు మారిపోతాయన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ అందిపుచ్చుకుని ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. ఆర్టిఫి షియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారని.. ఇలాంటి వాటిపై అవగాహన ఉండాలన్నారు. ఒకప్పుడు రాప్తాడు ఆటోనగర్ లో ఒక్క షెడ్ కూడా ఉండేది కాదని.. ఇప్పుడు అది రాప్తాడు మండల కేంద్రంలా మారిం దన్నారు. భవిష్యత్‌లో దాదులూరు ప్రాంతంలో ఎంఎస్ ఎంఈ పా ర్కు కూడా ఒక ఐకాన్ గా మారాలని శ్రీరామ్ ఆకాంక్షించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో మనం భూములు ఇచ్చేందుకు నిరాకరించడం వలన కియా పరిశ్రమ కోల్పోవాల్సి వచ్చింద న్నారు. ఈసారి దాదులూరు ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్కు ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగే అవకా శం ఉందన్నారు. గతంలో అబ్దుల్ కలాం చేతుల మీదుగా ఈ ప్రాంతంలో గోరుచిక్కుడు పరిశ్రమకు భూమిపూజ జరిగిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో గోరుచిక్కుడు పరిశ్రమ కోసం 8కోట్ల నిధులు మంజూరు చేయించి నిర్మించిన గోడౌన్ నిరూపయోగంగా మారిందన్నారు. ఇప్పుడు ఎంఎస్ఎంఈ పార్కు వస్తున్న నేపథ్యంలో దీనిని ఏదైనా అవస రాలకోసం వినియోగించేలా మార్క్ ఫెడ్ వారితో చర్చిస్తామన్నారు. రైతులు పూర్తిగా సహకరించి.. పరిశ్రమల కోసం భూములు ఇస్తేనే ముఖ్యమంత్రి కల నెరవేరుతుందన్నారు. ఇక్కడ పరిశ్రమలు వస్తే ప్రతి ఇంట్లో పిల్లలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. గత ఐదేళ్లలో కనగానపల్లి మండలంలో భూముల విషయంలో బెదిరింపులు, ఆక్రమణలు వంటివి జరిగాయన్నారు. అయితే ఇప్పుడు ఎంఎస్ఎంఈ పార్కు వస్తున్న నేపథ్యంలో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. పారిశ్రామిక వేత్తలకు పూర్తిగా సహకరించాలని.. ఎవరైనా ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దాదులూరు ప్రాంతం భవిష్యత్‌లో ఒక కియా తరహా ఇండస్ట్రియల్ ఏరియాగా మారాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

దాదులూరులో ఎంఎస్ఎంఈ పార్కు శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మరంగా ఏర్పాట్లు

వజ్రకరూరు మే 8 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 9 న మండలంలోని ఛాయాపురం గ్రామానికి విచ్చేస్తున్న నేపథ్యంలో పటిష్టమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గురువారం ఆయన ఛాయాపురం గ్రామం వద్ద నిర్మిస్తున్న హెలిపాడ్ పనులను, ప్రజా వేదిక పనులను, కాలువ వెడల్పు పనులను పరిశీలించి అధికారులతో చర్చించారు. ఇప్పటివరకు పూర్తి అయిన ఏర్పాట్లు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సభకు హాజరయ్యే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కు ఇబ్బ ందులు లేకుండా చూడా లన్నారు .పర్యటనలో ఎటు వంటి ఇబ్బందులు కానీ లోపాలు కానీ ఉండకూడదని అధికారులకు సూచించారు. ఆయన వెంట సీఎంవో అది. కారులు జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

11నెలల్లో 250కోట్లు రూపాయల సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించారు

- అది ముఖ్యమంత్రి చంద్రబాబుకి పేదల ఆరోగ్యం పట్ల స్పందన - సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి - అనంతకు 100టీఎంసీల నీరు తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

అనంతపురం అర్బన్, మే 8 ప్రభాతవార్త

కేవలం 11నెలల్లో రూ.250 కోట్లు పేదల ఆరోగ్యం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన సాయమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 11మందికి 13.34కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ 11నెలల కాలంలోనే కోటిన్నర లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యం విషయంలో చాలా ఉదారంగా స్పందిస్తున్నారని.. అందుకే ఇప్పటికే రూ. 250కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందించారన్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ వారికే సీఎంఆర్ఎఫ్ సాయం అరకొరగా ఉండేదన్నారు. అలాగే ఆరోగ్య శ్రీ బిల్లులు కూడా చెల్లించకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. ఇప్పుడు ఆ బిల్లులన్నీ ముఖ్యమంత్రి చెల్లించి పేదలకు వైద్యం అందేలా చూస్తున్నా రన్నారు. ఎవరికైనా అత్యవసర సమయాల్లో ఎల్ఓసీ ద్వారా కూడా సాయం చేస్తున్నారన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనంతపురం జిల్లా అంటే ప్రత్యేక అభిమానం అని అందుకే ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. శుక్రవారం రోజు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. గతంలో శ్రీశైలం నుంచి 50టీఎంసీలు నీరు వచ్చేదని ఇప్పుడు వంద టీఎంసీలు తీసుకురావాలని కాలువను డబుల్ చేస్తున్నార న్నారు. అలాగే జీడిపల్లి నుంచి లైనింగ్ చేస్తూ అన్ని ప్రాంతాలకు నీరు అందేలా చూస్తున్నా రన్నారు. గాంధీ జయంతిలోపు డంపింగ్ యార్డ్‌లో చెత్త లేకుండా చేస్తామన్నారు. మరువ వంక, నడిమి వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తా మన్నారు. అమృత్ స్కీం కింద 85కోట్ల పీఏబీఆర్ నుంచి తాగునీరు అందించే పనులు వేకంగా సాగుతున్నాయని ఎ మ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనం కి గంగారామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పీఎం.లక్ష్మి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాంజనేయులు, పరమేశ్వర్, కొండన్న, మాజీ కార్పొరేటర్ వడ్డే సరళ, దత్తాత్రేయాల కమిటీ చైర్మన్ రాయల్ మధు, మైనార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు నారాయణ స్వామి యాదవ్, ఈడిగ నాగభూషణం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

డిస్ట్రిబ్యూటరీ, పిల్ల కాలువల నిర్మాణం పూర్తిచేసి ఆయకట్టుకు నీరివ్వాలి

-ప్రధాన కాలువను నాటి హామీ మేకు 10వేల క్యూసెక్కులకు వెడల్పు చేయాలి - ఎండు మిర్చికు గిట్టుబాటు ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారు -విలేఖరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, మే 8 ప్రభాతవార్త

హంద్రీనీవా కాలువ నుండి డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణం పూర్తిచేసి రాయలసీమలో 6,02 లక్షల ఎకరాలకు అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3.45 లక్షల ఎకరాల ప్రతిపాధజత ఆయకట్టుకు సాగునీటిని అందించాలని హంద్రీనీవా ప్రాజెక్టు ప్రయోజనాలను కుదించే జీఓ నెంబర్ 404, 405లను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి కోరారు. గురువారం ఆయన ఉరవకొండలోని దేవాంగ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. హంద్రీనీవా ప్రధాన కాలువను 3,850 క్యూసెక్కుల సామర్థ్యంలో వెడల్పు చేయడంవల్ల పెద్దగా చేకూరే ప్రయోజనం ఏమీ ఉండ దన్నారు. మోన్నటి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు 10,000 క్యూసెక్కుల సామర్థ్యానికి కాలువను వెడల్పు చేయాలని కోరారు. జీడిపల్లి 216 కిలోమీటరు నుండి 400 కిలోమీటరు వరకు కాలువకు చేపట్టిన లైనింగ్ పనులను వెంటనే నిలిపిఏ యాలన్నారు. లైనింగ్ చేయడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతాయని లైనింగ్ కంటే కాలువ విస్తరణతోనే మరింత మేలు జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం అరకొరగా చెరువులకు నీరిచ్చి చేతులు దులుపుకోవడంవల్ల ఎలాంటి ప్రయో జనం ఉండట ం లేదని తమ పొలాలకు ప్రధాన కాలువ నుండి నీటిని మళ్లిం చుకోవడానికి రైతులు భగీరథ యజ్ఞం చేస్తూ లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకొంటున్నారన్నారు. ఆమిద్యాల-రాకెట్ల లిఫ్ట్‌ను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. సామూహిక బిందు సేద్యాన్ని పునః ప్రారంభించి నియోజకవర్గంలో మరో 50వేల ఎకరాలకు నీటిని అందించాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ధరల స్థిరీకరణకు నిధి ఏర్పాటుచేసి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో హెచ్ఎల్‌సీ, జీబీసీ, హంద్రీనీవా కాలువల కింద దాదాపు 48వేల ఎకరాల్లో ఎండు మిర్చి పంట సాగు అయిందని ఒక ఎకర లో పంట సాగు చేయ డానికి 1.5 లక్షల రూపాయల నుండి దాదాపు 2 లక్షల రూపాయల వరకు రైతులకు పెట్టుబడి అయిందన్నారు. అయితే తీరా పంట చేతికందిన తరువాత మిర్చి ధర దారుణంగా పతనం కావడంతో రైతుల పరిస్థితి అగ మ్య గోచరంగా మారి దన్నారు. 3 నెలల క్రితం వరకు బ్యాడిగ, డబ్బీ రకం మిర్చి క్వింటాల్ ధర 32వేల రూపాయల నుండి 38 వేల రూపాయలు వరకు ఉండగా ఇప్పుడు 12 నుండి 16వేల రూపాయలకు పడిపోయిందన్నారు. మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం వెంటనే సేకరించపోతే మిర్చి రైతుల ఆత్మహత్యలు చూడాల్సి వస్తుంద న్నారు. రైతులు పండించిన పంట కోల్డ్ స్టోరేజీల బాడుగలకే సరిపోయే దుస్థితి నేడు నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కరువు పీడిత అనంతపురం జిల్లా రైతాంగాన్ని ఆదుకో వాలని కోరారు. అధికారంలోకి వచ్చి ఇప్పటికే ఏడాది కాలం గడుస్తోందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకో వాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, ఉపాధ్యక్షులు బ్యాళ్ళ ప్రసాద్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు అబ్బాస్ రహిమాన్, జిల్లా కార్యదర్శి వడ్డే శ్రీనివాసులు, నాయకులు షోయబ్, రమేష్, చంద్ర, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

ముఖ్యమంత్రి పర్యటనలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) భద్రత

- ఎటువంటి లోటు పాట్లకు తావు ఇవ్వొద్దు - జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్, జిల్లా ఎస్పీ వి.రత్న

శ్రీసత్యసాయి జిల్లా, మే 08, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించే ప్రాంతాలలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా పటిష్ట భద్రత చర్యలు చేపట్టినట్లు శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలియజేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలి ంచేందుకు విచ్చేస్తు న్నారన్నారు ముఖ్యమంత్రి విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయంకు చేరుకోనున్న నేపథ్యంలో గురువారం పుట్టపర్తి విమానాశ్రయం నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పి వి.రత్న, ఎస్.ఎస్.జి అధికారులతో కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్ కి సంబంధించిన రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. శుక్రవారం ఉదయం విజయవాడ విమానాశ్రయం నుండి ఉదయం బయలుదేరి ఉదయం 10.50 పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో ఉదయం 10:55 గంటల నుండి అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గం బయలుదేరి వెళ్తారు, తిరిగి మధ్యాహ్నం 3.00 గంటలకు హెలికాప్టర్లో పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుం టారు. కొంత సమయం విమానా శ్రయంలో విశ్రాంతి తీసుకొని మధ్యాహ్నం 3:10 నిమిషాలకు బెంగళూరు విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పా ట్లను పకడ్బం దీగా చేపట్టాలని, ఎటు వంటి లోటు పాట్లకు తావు ఇవ్వరాదని, భద్రతా చర్యలపై సంబంధిత అధికారు లకు కలెక్టర్, ఎస్పిలు దిశా నిర్దేశం చేశారు.

విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నజిల్లా కలెక్టర్, ఎస్పి

అది స్కీం కాదు.. భారీ స్కాం

కుట్టు శిక్షణలో రూ.167 కోట్ల గోల్ మాల్ - వైసిపి ఇన్చార్జ్ దీపిక వేణు తీవ్ర ఆరోపణ

హిందూపురం మే 8 ప్రభాతవార్త

బీసీ మహిళలకు ఉపాధి కల్పన పేరుతో ఉచితంగా కుట్టుమిషన్, శిక్షణ ఇచ్చేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ప్రారంభించిన ఈ స్కీం.. భారీ స్కాంకు నిలయంగా మారిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి, రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ శివకుమార్ తీవ్రంగా ఆరోపించారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ రూ. 230 కోట్ల ఖర్చుతో రాష్ట్రంలో లక్ష మందికి పైగా బీసీలను లబ్ధిదారులుగా చేసినట్టు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ప్రాతినిధ్యం వహిస్తున్న కూటమి ప్రభుత్వం వెల్లడించింది అన్నారు. మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చేందుకు నెలకు రూ.వెయ్యి చొప్పున రూ. 3,000 సరిపోతుందని, టోకుగా కుట్టు మిషన్లు కొనుగోలు చేస్తే ఒక్కొక్కటి రూ. 4,300 కు లభ్యమవుతుందన్నారు. ఒక్కొక్కరికి రూ.7,300 మాత్రమే ఖర్చు అయ్యే ఈ స్కీమ్ లో ఒక్కొక్కరికి రూ. 23,000 ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమన్నారు. ముఖ్యంగా ఈ పథకానికి కుట్టు మిషన్లు, శిక్షణ ఇచ్చేందుకు టెండర్లు పిలవగా 60 కాంట్రాక్టర్లు పాల్గొనగా ఎలాంటి అర్హత లేని ముగ్గురికి కాంట్రాక్ట్ పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కట్టబెట్టిందని విమర్శించారు. 167 కోట్ల భారీ అవినీతిని అధికారులు, మంత్రులు, కాంట్రాక్టర్లు స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. వెనుకబడిన తరగతుల ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ కూడా ఈ విషయాన్ని గమనించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కోరుకుంటు న్నట్టు చెప్పారు. ఆధారాలతో సహా అవినీతి నిరూపిస్తామని వారు ప్రభుత్వా నికి సవాల్ చేశారు. ఇప్పటికైనా స్వాహా చేస్తున్న సొమ్మును నిజంగా బిసి వర్గానికి చెందిన లబ్ధిదారులకే చెందేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. శిక్షణ కేంద్రాల్లో కనీస సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు నాగమణి, మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, కౌన్సిలర్లు వెంకట నాగేంద్రబాబు, రామచంద్ర, షాజియా బాను, మల్లికార్జున, చిలమత్తూరు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్చార్జి దీపిక వేణు

రాయలసీమ ప్రయోజనాలు కొత్తగా చంద్రబాబు ప్రజల మనోభావాలకు అనుగుణంగా లైనింగ్ పనులు చేపట్టాలి

- అమరావతిపై ఉన్న శ్రద్ధ రాయలసీమ ప్రాంతంపై లేదా - రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

అనంతపురం సిటీ, మే 8 ప్రభాతవార్త

రాయలసీమ వాసి అయి ఉండి రాయలసీమ ప్రయోజనాలు పట్టవా చంద్రబాబునాయుడు అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా ప్రజా ప్రతినిధులతో జిల్లాలోని ప్రధాన అంశాలపై చర్చించాలని సూచించారు. ప్రధానంగా జిల్లాలోని రైతాంగం మేధావులు, ప్రజా ప్రతినిధులు హంద్రీనీవా లైనింగ్‌ను వ్యతిరేకిస్తున్నారని, ప్రజల మనోభావాలు, అభిప్రాయాలకు అనుగుణంగా లైనింగ్ పనులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కుప్పంకు నీళ్లు తీసుకెళ్లడాన్ని ఎవరూ వ్యతిరేకించరని, అయితే లైనింగ్ ద్వారా ఈ ప్రాంతంలో బూ గర్భ జలాలు అడుగంటిపోయే పరిస్థితి ఉందని ఈ ప్రాంత రైతాంగం శవాల మీద నీరు తీసుకెళ్లడాన్ని తప్పు పడుతున్నామన్నారు.

హంద్రీనీవా కాలువ లైనింగ్ ద్వారా కాలువల్లో కమిషన్ల కోసం జిల్లాలోని కొందరు టీడీపీ ప్రజా ప్రతి నిధులు దృష్టి సారించారన్నారు. అందులోభాగంగానే కళ్యాణదుర్గం ఎమ్మెల్యే తమ కన్‌స్ట్రక్షన్ ద్వారా సత్యసాయిజిల్లాలో లైనింగ్ పనులను చేపడు తున్నారని, పుట్టపర్తిలో సైతం ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులు భూమి పూజలు చేసి పనులను ప్రారంభించి లైనింగ్ పనులకు అండగానిలిచారన్నారు. అయితే లైనింగ్ పనులు చేపడితే భూ గర్భ జలాలు అడుగంటుతాయి. రైతులు చేస్తున్న ఆందోళనలు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. వైసిపి పాలనలో గంప మట్టి తీయలేదని మాట్లాడుతున్న టిడిపి నేతలు గాలేరి నగరి పథకం ద్వారా గండికోటలో 20 టీఎంసీల నీటిని మిగిల్చిన అంశాన్ని ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రశ్నించారు. అనంతపురం జిల్లాలో కూటమి పాలనలో రాక్షస రాజ్యం చేస్తున్నారని విమర్శించారు. వైసిపి నేతలపైనే హత్యలు, దాడులు చేస్తూ తిరిగి వైసిపి నేతలపైనే కేసులు బనాయిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో హత్యకు గురైన వైసిపి నేతను పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాపిరెడ్డిపల్లికి విచ్చేస్తే పోలీసుల వైఫల్యం వల్ల హెలీప్యాడ్ ఘటన చోటు చేసుకుంటే తిరిగి వైసిపి నేతలపైనే కేసులు బనాయిస్తున్నారన్నారు. వాస్తవానికి హెలీప్యాడ్